ప్రజాశక్తి

బుధవారం 7 డిసెంబర్ 2022 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

దేశమంటే అంబాని, అదానీలది కాదు

- హామీలను విస్మరించి వ్యవసాయాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్న కేంద్రం
- సాగును, రైతును కాపాడుకోవడానికి మరో జాతీయ పోరాటానికి సిద్ధం కావాలి
- అఖిల భారత కిసాన్ సభ నాయకులకు పి.కృష్ణప్రసాద్ పిలుపు
- పల్నాడు జిల్లాలో అమరజ్యోతి యాత్రకు డప్పులు, హారతులతో ఘన స్వాగతం
- జిల్లా కేంద్రం నరసరావుపేటలో బహిరంగ సభకు భారీగా హాజరైన జనం
- వివిధ సంఘాల సంఘీభావం

ప్రజాశక్తి - నరసరావుపేట, పిడుగురాళ్ల, వినుకొండ

వినుకొండలో మాట్లాడుతున్న కృష్ణప్రసాద్, నరసరావుపేటలో డప్పుల దరువుతో జాతాకు స్వాగతం పలుకుతున్న మహిళలు

దేశం అంటే అంబానీ అదానిలదీ కార్మిక, కర్షక, సామాన్య, మధ్య తరగతి ప్రజలదని ఆలిండియా కిసాన్ సభ (ఎఐకెఎస్) కోశాధికారి, కేరళ రాష్ట్రనికి చెందిన మాజీ ఎమ్మెల్యే పి.కృష్ణ ప్రసాద్ అన్నారు. ఎఐకెఎస్ జాతీయ మహాసభ జయప్రదం కోసం చేపట్టిన అమరజ్యోతి యాత్ర మంగళవారం పల్నాడు జిల్లాలో పర్యటించిది. దాచేపల్లి, పిడుగురాళ్ల, నరసరావుపేట, వినుకొండలో జాతా పర్యటించగా జాతాకు మహిళలు, ప్రజా సంఘాల నాయకులు మేళ తాళాలతో ఘన

▶ 2లో

నాడు రమ్య నేడు తపస్వి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సోషల్ మీడియాలో యువతి, యువకుల మధ్య ఏర్పడుతున్న పరిచయాలు ప్రాణాలు తీస్తున్నాయి. గుంటూరులో 2021 ఆగస్టు 15న జరిగిన బీటెక్ విద్యార్థిని నల్లపు రమ్య (20) హత్య కేసు తరహాలోనే పెదకాకాని మండలం తక్కెళ్లపాడులో సోమవారం రాత్రి డెంటల్ విద్యార్థినీ పిన్నమనేని తపస్వి(21) దారుణ హత్యకు గురైంది. ఈ ఘటన జిల్లాలో తీవ్రకలకలం రేపింది. ఈ కేసులో నిందితుడు జ్ఞానేశ్వర్‌ను పెదకాకాని పోలీసులు మంగళవారం రాత్రి అరెస్టు చేశారు. నిందితుణ్ణి కోర్టులో హాజరు పర్చనున్నట్టు పోలీసులు తెలిపారు. ప్రేమించానని నమ్మించడంతోపాటు నిరాకరించారనే కక్షతో తపస్విని జ్ఞానేశ్వర్ ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఇదే రీతిలో గతంలో రమ్య హత్య కూడా జరిగింది. ఇద్దరు విద్యార్థులు నిందితులకు

▶ 2లో

తపస్వి హత్య కేసులో నిందితుడికి కఠిన శిక్ష

2లో

13, 14 తేదీల్లో బాలోత్సవం

- జయప్రదం చేయాలని నిర్వాహకుల పిలుపు
- పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రముఖులు

8 లో

గుంటూరులో మాట్లాడుతున్న పాశం రామారావు

అమరావతిలో కెవిపిఎస్ నివాళి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

వార్తలు లోపలి పేజీల్లో

హక్కుదార్లకు భూమి పత్రాలు

- పంపిణీ చేసిన మంత్రి అంబటి రాంబాబు
- భూముల రీ సర్వే చారిత్రక కార్యక్రమమని కితాబు

8 లో

సర్దుబాటును విరమించుకోవాలి

- ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలి : యుటిఎఫ్
- పల్నాడు డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా - వినతి

ప్రజాశక్తి - నరసరావుపేట

డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

పని సర్దుబాటు విరమించుకొని ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉపాధ్యాయులు పల్నాడు జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేశారు. జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జి.విజయసారథి మాట్లాడుతూ జీవో 117ను అమలు చేస్తూ ఉపాధ్యాయుల సంఖ్యను భారీగా కుదించారని, ఖాళీ పోస్టులకు డీఎస్సీ నిర్వహించాల్సి ఉండగా పని సర్దుబాటు పేరుతో గందరగోళం నెలకొల్పారని అన్నారు. వేల సంఖ్యలో ప్రమోషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం చివరకు కుదించి 2 నెలల క్రితం ప్రమోషన్లకు ఉపాధ్యాయుల నుండి విల్లింగ్ తీసుకొని వారికి

▶ 2లో

పంటపై వాయుగండం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బంగళాఖాతంలో ఏర్పడిన వాయుగండం బుధవారం తుపానుగా మారుతుందన్న సమాచారం జిల్లాలో రైతులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. పంటలు చేతికి వచ్చే సమయంలో ఏటా నవంబరు, డిసెంబరు నెలల్లో తుపాన్లు సంభవించడం పరిపాటిగా మారింది. దీంతో రైతులు చేతికి వచ్చిన పంటలను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు.

ప్రస్తుతం జిల్లాలో వరి కోతలు, పత్తి తీతలు, మిరపకాయలను కోసేందుకు రైతులు సన్నద్ధమై ఉన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మంగళవారం వాయుగుండంగా మారింది. బుధవారం తుపానుగా మారి జిల్లా వ్యాప్తంగా ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. తుపాను ప్రభావం

▶ 2లో

ఆయువు తీసిన విషవాయువులు

సున్నం బట్టీలో పని చేస్తూ కుప్పకూలి కార్మికుడు దుర్మరణం

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

ఘటనా స్థలిలో మృతదేహం వద్ద విలపిస్తున్న మృతుడు నాగేశ్వరరావు భార్యాబిడ్డలు

భార్యాభర్తలిద్దరూ సున్నం బట్టీలో రెక్కలు ముక్కలు చేసుకుంటేనే పూట గడిచేది.. అయినా వారి ఆర్థిక స్తోమత అంతంత మాత్రమే.. అందుకే తమ ముగ్గురు కుమార్తెల్లో ఒకరిని అత్తగారి ఇంటి వద్ద ఉంచి చదివిస్తున్నారు. మరో ఇద్దరు పిల్లల్ని నానా కష్టాలు చేసి సాకుతున్నారు.. ఇంతలోనే విషపు వాయువులు కుటుంబ పెద్ద ఆయువును పీల్చేశాయి. సున్నం బట్టీలో పని చేసే క్రమంలో కార్మికుడు మృత్యువాత పడిన ఘటన పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణం చంద్రపాలెంలో మంగళవారం చోటుచేసుకుంది. మృతుని కుటుంబీకులు, తోటి కార్మికుల వివరాల ప్రకారం.. చంద్రపాలెం

▶ 2లో

తపస్వి తల్లిదండ్రులను పరామర్శిస్తున్న వాసిరెడ్డి పద్మ

తపస్వి హత్య కేసులో నిందితుడికి కఠిన శిక్ష

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఘోర నేరాలకు పాల్పడుతున్న నిందితులకు కఠినమైన శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. ఇటువంటి ఘటనలపై ప్రభుత్వం ఉపేక్షించదని హెచ్చరించారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తక్కెళ్లపాడులో సోమవారం రాత్రి జ్ఞానేశ్వర్ చేతిలో హత్యకు గురైన డెంటల్ విద్యార్థిని తపస్వి మతదేహాన్ని ఆమె జిజిహెచ్‌లో మంగళశారం పరిశీలించారు. ఘటనపై పోలీసు అధికారులతో మాట్లాడారు. మృతురాలి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తపస్విని హత్య ఘటన అందరి హదయాలను కలచి వేసిందన్నారు. ప్రేమ పేరుతో ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్‌ల ద్వారా పరిచయం అవుతున్న స్నేహాల పట్ల యువతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. కలిసి మాట్లాడుకుంటున్న వారే కత్తులు దూసుకోవడం ఆందోళన కలిగిస్తోందని, నిందితుడు వేధిస్తున్న విషయాన్ని తపస్వీ తన తల్లిదండ్రులకూ చెప్పలేక పోయిందని అన్నారు. ఈ ఘటన ఎదురవుతుందని మృతురాలు ఊహించలేకపోయిందన్నారు. ఈ కేసులో పోలీసులు సమగ్ర విచారణ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. ఆమెవెంట డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ పద్మశ్రీ, సంధ్యావళి, సివిల్ సర్జన్ ఆర్‌ఎంఒ డాక్టర్ సతీష్ కుమార్‌ఉన్నారు.

సర్దుబాటును విరమించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పోస్టులు కేటాయించలేదని మండిపడ్డారు. ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చేందుకు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు సర్దుబాటు చేయడంతో ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధనకు అంతరాయం ఏర్పడుతోందని అన్నారు. వేసవి సెలవుల్లో నిర్వహించాల్సిన బదిలీలు నిర్వహించకుండా తాత్సారం చేస్తున్నారని, తక్షణమే బదిలీల షెడ్యూల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదన్నారు. సమస్యలపై ఉద్యమిస్తున్న ప్రతిసారీ పోలీసులను అడ్డం పెట్టుకొని నిర్బంధానికి గురి చేస్తున్నారని, ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయులపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమని అన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటప్పయ్యకు వినతి పత్రం అందజేశారు. నాయకులు కె.శ్రీనివాసరెడ్డి, ఎన్.సుందరరావు, ఎ.భాగ్యశ్రీదేవి, జె.వాల్యానాయక్, ఎం.మోహన్‌రావు, జమాల్, అరుణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, ఉషారాణి, ఎమ్‌డి గఫార్, కె.తిరుపతిస్వామి, వి.నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, మల్లికాబేగం, నాగరాణి, అంజలి పాల్గొన్నారు.

విజయకీలాద్రిపై 27 అడుగుల ఏకశిలా విగ్రహం

ప్రజాశక్తి-తాడేపల్లి

సీతానగరంలోని విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై 27 అడుగుల ఏకశిలా ఆంజనేయస్వామి విగ్రహ స్థాపన చినజీయర్ ప్రారంభించారు. కార్యక్రమంలో జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు నిర్వాహకులు పి.వెంకటాచార్యులతో పాటు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

దేశమంటే అంబాని, అదానీలది కాదు

(మొదటి పేజీ తరువాయి)

స్వాగతం పలికి హారతులు పట్టారు. భారీ జనసందోహం మధ్య పల్నాడు జిల్లా కేంద్రమైన నరసపరావుపేటలోని పల్నాడు బస్టాండ్ కూడలిలో నిర్వహించిన బహిరంగ సభ ప్రాంగణ వద్ద డప్పు కళాకారుల ప్రదర్శనలు, ప్రజానాట్య మండలి కళాకారుల గేయాలు అలరించాయి. సభకు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు అధ్యక్షత వహించగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు విత్తనాలు, ఎరువులు, మార్కెట్లు అందుబాటులో లేకుండా చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందన్నారు. రైతులతోపాటు ప్రజలందరికీ ప్రమాదకరమైన విద్యుత్ సవరణ బిల్లును తిప్పికొట్టేందుకు అందరూ ఐక్యమవ్వాలని పిలుపునిచ్చారు.

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ పంటలకు మద్దతు ధరలు కల్పించాలని, వ్యవసాయాన్ని బతికించి రైతు ఆత్మహత్యలను నివారించాలని డిమాండ్ చేశారు. ఇందుకు చర్యలు తీసుకునేలా మోడీ సంగతి తేల్చేందుకు ప్రజలు ఉద్యమించాలన్నారు. మద్దతు ధరల చట్టం కోసం ఐదు లక్షల మందిని సమీకరించి ఏప్రిల్ 5న ఢిల్లీలో పోరాటానికి రైతుల్ని చైతన్యవంతం చేస్తున్నామని చెప్పారు. ఐక్య పోరాటాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని, ఈ పోరాటాలకు ఎఐకెఎస్ ప్రణాళికలు రూపొందిస్తుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, ఎఐకెఎస్ నాయకులు ప్రకాశన్ మాస్టర్ మాట్లాడుతూ రైతులు తిరుగుబాటు చేస్తే ఎలా ఉంటుందో మోడీ ప్రభుత్వానికి తెలుసని, ఢిల్లీలో చారిత్రక పోరాటం అందుకు నిదర్శనమని చెప్పారు. సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలంటే మళ్లీ అదే తరహా పోరాటానికి రైతులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రైతు సంఘ తెలంగాణ రాష్ట్రం కార్యదర్శి టి.సాగర్ మాట్లాడుతూ జాతాలకు రైతులు, ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న కేంద్రమంత్రి అజయ్ కుమార్ మిశ్రా పై చర్యలు తీసుకుంటామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం మాట ఇచ్చి తప్పిందన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను విమర్శించారు. ఎఐకెఎస్ పోరాటాలకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఇదిలా ఉండగా పిడుగురాళ్లలో మార్కెట్ యార్డు నుండి మాచర్ల బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన చేపట్టిగా అనంతరం టి.శ్రీనివాసరావు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. శావల్యాపురంలో యాత్రకు ఘన స్వాగతం పలికారు. వినుకొండలో యాత్రకు ప్రజాసంఘాలు ఘన స్వాగతం పలకగా శివయ్య స్తూపం సెంటర్లో సభ నిర్వహించారు. కార్యక్రమాల్లో కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షులు కె.రామారావు, రైతు సంఘం పల్నాడు, గుంటూరు జిల్లాల అధ్యక్షులు జి.బాలకృష్ణ, జె.శివశంకరరావు, వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, తెలుగు రైతు అధికార ప్రతినిధి జి.జనార్ధన్‌బాబు, ఎఐటియుసి పల్నాడు జిల్లా కన్వీనర్ కె.రాంబాబు, పిడిఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు గుంటూరు విజయకుమార్, రైతు సంఘం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు ఇ.మస్తాన్‌రెడ్డి, టి.పెద్దిరాజు, కె.నాగేశ్వరరావు, సిలార్ మసూద్, డి.శివకుమారి, షరీఫ్, జి.రజిని, జి.ఉమశ్రీ, చందు మాస్టర్, రాజా, ముని వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వరరావు, నాగేంద్ర మాస్టర్, శివరామకృష్ణ, వెంకటేశ్వర్లు, జి.కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, డి.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, పిచ్చిరెడ్డి, పుల్లారావు పాల్గొన్నారు.

నరసరావుపేటలో బైక్ ర్యాలీ చేస్తున్న నాయకులు

పిడుగురాళ్లలో బైక్ ర్యాలీ చేస్తున్న నాయకులు

నరసరావుపేట సభకు హాజరైన రైతులు, నాయకులు

నాడు రమ్య-నేడు తపస్వి

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం అయిన వారుకావడం గమనార్హం. కృష్ణా జిల్లా పమిముక్కల మండలం కృష్ణాపురానికి చెందిన తపస్వికి, ఉంగుటూరు మండలం మానికొండకు చెందిన జ్ఞానేశ్వర్‌కు ఇన్‌స్టాగ్రాం ద్వారా ఏర్పడిన పరిచయం ప్రేమ వ్యవహారానికి దారితీసింది. ప్రేమ వ్యవహారం కొనసాగుతుండగా ఇద్దరి మధ్య విబేధాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కొద్ది రోజుల క్రితం జ్ఞానేశ్వర్‌పై తపస్వి కృష్ణా జిల్లా పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు అప్పట్లో జ్ఞానేశ్వర్‌కు, అతని తండ్రికి హెచ్చరికలు చేసి పంపారు. ఈ నేపథ్యంలో తపస్విపై కక్ష పెంచుకున్న జ్ఞానేశ్వర్ సోమవారంరాత్రి తక్కెళ్లపాడు వచ్చి స్నేహితురాలి ఇంట్లో ఉండగా ఆమెపై సర్జికల్‌బ్లేడుతో దాడి చేసి హత్య చేశారు. ఇద్దరు విద్యార్థులు ఒకే తరహాలో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడటం, తరువాత ప్రేమగా మారటం, వివాదాలు రావడం, ప్రమోన్మోదుల చేతిలో హత్యకు గురికావడం సంచలనం రేపింది. రమ్య హత్య కేసులో నిందితుడు శశికృష్ణ టాపీ వర్కరు అయినప్పటికీ చదువుకున్న వాడిలా, అనాథగా చెప్పుకుని రమ్య నుంచి సానుభూతి పొంది తన వైపునకు తిప్పుకున్నాడు. అయితే తపస్వి కేసులో నిందితుడు జ్ఞానేశ్వర్ తాను కృష్ణా జిల్లా వాడినని, ఒకే కులానికి చెందిన వాడినని, స్టాఫ్ట్ వేర్ ఉద్యోగినని చెప్పుకుని తపస్విని ఆకర్షించాడు. సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలన్న అంశంపై ప్రభుత్వాలు, తల్లిదండ్రులు విద్యార్థులను చైతన్యం కల్గించలేకపో తున్నారనడానికి ఈ రెండు ఘటనలు ఉదాహరణగా నిలుస్తున్నాయి. ప్రేమవ్యవహారాలు కొన్ని కుటుంబాల్లో,తల్లిదండ్రుల్లో తీవ్ర మానసిక క్షోభను మిగులుస్తున్నాయి.

9నెలల వ్యవధిలో ఉరిశిక్ష

గత ఏడాది ఆగస్టు 15న జరిగిన నల్లపు రమ్య హత్య కేసులో ప్రధాన నిందితుడు శశికృష్ణకు ఈ ఏడాది ఏప్రిల్ 29న గుంటూరు కోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. దిశ చట్టం సూర్పితో నమోదు చేసిన ఈ కేసులో కేవలం 9 నెలల వ్యవధిలో ఉరిశిక్ష పడేందుకు దర్యాప్తును అత్యంత వేగంగా నిర్వహించారు. రమ్య హత్య కేసు మాదిరిగానే తప్పస్వి కేసు కూడా వేగంగా దర్యాప్తు చేసి త్వరగానే ఛార్జిషీటు దాఖలు చేస్తామని ఎస్పి ఆరీఫ్ హఫీజ్ తెలిపారు. దిశచట్టం స్ఫూర్తితోనే వీలైనంత త్వరగా దర్యాప్తు పూర్తిచేసి ఛార్జిషీటు దాఖలు చేసి నిందితుడికి శిక్షపడేలా దర్యాప్తు చేస్తామని తెలిపారు. పెదకాకాని సిఐ ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

ఆయువు తీసిన విషవాయువులు

(మొదటి పేజీ తరువాయి)

పాంతానికి చెందిన అంబోరు నాగేశ్వరరావు (35) తొలినుండీ స్థానికంగా ఉన్న బిఆర్‌కె సున్నం బట్టీలో పని చేస్తుంటాడు. భార్యకూడా అక్కడే పని చేస్తుంటుంది. తెల్లవారుజామున పనికి వెళ్లి ఆరేడు గంటలు పని చేస్తే వచ్చే రూ.200-250తో ఇల్లు గడవక ఇతర చిన్న చితక పనులు చేసుకుంటున్నారు. కొంతకాలం వ్యవసాయం చేసినా ఆర్థిక పరిస్థితి మెరుగవకపోవడంతో నాగేశ్వరరావు మళ్లీ మూడు నెలల నుండి మళ్లీ బట్టీ పనికే వెళ్తున్నాడు. ప్రతిరోజూ మాదిరే మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు పనికి వెళ్లాడు. బట్టీ లోపలున్న సున్నాన్ని బయటకు తెచ్చే క్రమంలో 6 గంటలప్పుడు ఒక్కసారిగా కుప్పకూలి పడిపోగా గమనించిన తోటి కార్మికులు హుటాహుటిన స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే నాగేశ్వరరావు మృతి చెందినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు. బట్టీలో నుండి వచ్చే విషవాయువుల వల్లే నాగేశ్వరరావు మృతి చెంది ఉంటాడని కార్మికులు చెబుతున్నారు. మరోవైపు బట్టీ యాజమాన్యం గాని, కార్మిక శాఖాధికారులుగానీ ఘటనా స్థలికి చేరకపోవడం, మృతిపై సరిగా స్పందించలేదు. దీంతో నాగేశ్వరరావు మృతదేహాన్ని అక్కడే ఉంచి కార్మికులు, మృతుని కుటుంబీకులు 3 గంటల వరకూ ఆందోళన చేశారు. మృతునిది కడుబీద కుటుంబమని, నాగేశ్వరరావుకు ముగ్గురు కుమార్తెలున్నారని, నాగేశ్వరరావు దంపతుల రెక్కల కష్టమే ఆధారంగా బతికే ఆ కుటుంబానికి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై పోలీసు కేసు కూడా నమోదు కాకపోవడం గమనార్హం. అయితే కొద్దిమొత్తం పరిహారంతో యాజమాన్యం మృతుని కుటుంబాన్ని ఒప్పించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా మృతుని కుటుంబానికి యాజమాన్యం రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని సున్నం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.గిరిబాబు, టి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రమాదాలకు నిలయమైన బట్టీల్లో నుండి వెలువడే విషవాయువులు పీల్చుకోవడం వల్ల శ్వాసకోశ వ్యాధులకు గురై అనేకమంది కార్మికులు చనిపోతున్నారని, అయినా యాజమాన్యం, కార్మిక శాఖాధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.

నేడుమండల పరిషత్ సర్వ సభ్య సమావేశం

ప్రజాశక్తి-కొల్లిపర

ఎంపీపీ భీమవరపు పద్మావతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి శ్రీనివాసులు తెలిపారు. ఈ సమాశానికి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

పంటపై వాయు'గండం'

(మొదటి పేజీ తరువాయి)

మూడు రోజుల పాటు ఉంటుంది. బుధవారం రాత్రి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గురు, శుక్రవారాల్లో తుపాను ప్రభావం జిల్లాలోని డెల్టా పై ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 5 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. గత కొద్ది రోజులుగా కోతలు ప్రారంభం అయ్యాయి. తుపాను డుతున్నారు. ఇప్పటికే కోసిన వారు నూర్పిడి చేసేందుకు యంత్రాల కోసం ప్రయత్నిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో నూర్పిడి చేస్తే ఆరబెట్టుకునే అవకాశం లేనందున కోసి కుప్పలు వేస్తున్నామని చెబుతున్నారు. అలాగే డెల్టాలో గాలులకు వరి పైరు నెల వాలుతోంది. కోతలకు సిద్ధంగా ఉన్న పైరు నేల వాలి తడిస్తే తీవ్రంగా నష్టం జరుగుతుందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే కోసి నూర్పిడి చేసిన వారు తేమశాతం అధికంగాఉన్నా ఆరబెట్టుకునే అవకాశం లేక అయినకాడికి వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. మెట్ట ప్రాంతంలో మూడో విడత పత్తి తీయడానికి సిద్ధంగా ఉన్న పొలాల్లో వర్షం కురిస్తే దూది కింద పడిపోయి ఎందుకు పనికిరాకుండాపోతుందని, అలాగే కాయలు కుళ్లి పోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మిర్చి పైరు ఎదుగదల దశలో ఉంది. కొన్ని ప్రాంతాల్లో మిరపకాయలు కోతలకు సిద్ధం అయ్యాయి. ఈ పరిస్థితుల్లో వర్షాలు కురిస్తే తీవ్ర నష్టం ఉంటుందని చెబుతున్నారు. వరికి ఎకరాకు రూ.40 వేలు, పత్తికి రూ.50 వేలు,మిర్చికి రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టి ఉన్నామని రైతులు తెలిపారు. ఇదిలా ఉండగా తుపాను ప్రభావంతో జిల్లాలో చలిగాలులు పెరిగాయి. చలితో వృద్ధులు, పిల్లలు అల్లాడుతున్నారు. చలి తీవ్రత పెరగడంతో రాత్రి వేళ 9 గంటల కల్లా ప్రజలు ఇళ్లకు చేరుతున్నారు. చలిగాలులు, మంచు వల్ల ఉదయం 9 గంటల వరకు ప్రజలు బయటకు రావడానికి వెనుకంజ వేస్తున్నారు.

శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో

హోంగార్డుల సహకారం అభినందనీయం

హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవంలో పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

ప్రజాశక్తి - నరసరావుపేట

1963లో ఆవిర్భవించిన హోంగార్డు వ్యవస్థ పోలీసు శాఖలో అంతర్భాగమని, శాంతిభద్రతల పరిరక్షణలో, బందోబస్తు, నేరనియంత్రణ, టెక్నికల్ విభాగాలలో, ట్రాఫి క్ నియంత్రణలో కానిస్టేబుల్స్‌తో పాటు వారు కష్ట పడు తూ విధులు నిర్వహిస్తున్నారని పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ప్రశంసించారు. ఎస్పీ కార్యాలయంలో మంగళవారం 60వ హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పరేడ్ కమాండర్ హోంగార్డు గార్డు శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఎస్పీకి గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ శాఖలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ, విధులలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఏడు గురు హోంగార్డు గార్డులకు అతి ఉత్కృష్ట సేవా పత కం, ఉత్కృష్ణ సేవా పతకాలను అందజేశారు. అదేవిధంగా స్వచ్ఛం ద పదవీవిరమణ చేసిన ఇద్దరు హోంగార్డులకు రూ. 5 లక్షల చెక్కు లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డు వ్యవస్థతో పోలీస్ శాఖ యొక్క

సామర్థ్యాలు పెరిగాయని అన్నారు.హోంగార్డులకు అండగా ఉంటూ వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి,వారి సంక్షేమానికి కృషిచేస్తున్న హోంగార్డు ఆర్.ఐ రవికిరణ్‌ను అభినందించారు. హోం గార్డులు నీతి, నిజాయితీ, అంకితభావంతో అహర్నిశలు పనిచేస్తున్నారని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మెరుగ్గా పనిచేస్తూ ఈ వ్యవస్థకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ(అడ్మిన్) జి. బిందుమాధవ్,అదనపు ఎస్పీ(ఏఆర్)రామచంద్రరాజు ,ఏఆర్ డీఎస్పీ చిన్నికష్ణ,ఎస్బి సీఐ ప్రభాకర్,ఆర్ ఐ లు రవి కిరణ్,వెంకట రమణ,రాజ్ కుమార్,రమణారెడ్డి,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న బీర్లు స్వాధీనం

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం ఎర్రబాలెంలో స్పెషల్ బ్రాంచ్ సమాచారం మేరకు మంగళవారం ఎర్టిగా కారులో 30 కేసుల బీరులను మంగళగిరి రూరల్ ఎస్ ఐ మహేష్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎర్రబాలెం పరిసరాల్లోని మద్యం దుకాణాల్లో వీటిని కొనుగోలు చేసినట్లుగా సమాచారం. కొనుగోలు చేసిన బీరులను నరసరావుపేట కు తరలిస్తున్నట్లుగా సమాచారం. వైన్ షాప్ లో బీర్లు కొనుగోలు చేస, నరసరావుపేట బార్ లో ఎక్కువ ధరకు విక్రయాలు జరిపేందుకు వాటిని తరలి స్తున్నట్లుగా సమాచారం. మంగళగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పూర్తికాని పోలవరం,పెరిగిన ధరలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రాష్ట్రంలో పూర్తికాని పోలవరం, పెరిగిధరలు ఇదేం కర్మ అని రాష్ట్ర రైతు మిడియా కో-ఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రత్తిపాడు మండలంలోని నడింపాలెంలో మంగళవారం ఇదే కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గింజుపల్లి శివరంప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన రాష్ట్రంలో గుంతల మాయమైన రోడ్లు, పెరిగిన నిత్యావసర ధరలు, పెట్రోల్ ,డీజిల్, విద్యుత్ చార్జీలతో భారాలు మోపుతూ ప్రజలను దోచుకు తింటున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో కె.పెంటరెడ్డి, భాగ్యరావు, తిక్కిరెడ్డిపాలెం సర్పంచ్ ఎం.జగన్, వి.సుబ్బా రావు, శ్రీకాంత్, రవి, మీరా పాల్గొన్నారు.

పేదలకు పట్టెడ అన్నం పెట్టడమే ధ్యేయం : ఆలపాటి

ప్రజాశక్తి-తెనాలి

పేదలకు పట్టెడన్నం పెట్టడం లక్ష్యంగా టిడిపి ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌లను ప్రభుత్వం మూసివేయటం దుర్మార్గమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. టిడిపి ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్న స్థానిక శివాజి చౌక్‌లోని అన్నా క్యాంటీన్-2 నిర్వహణ 100 రోజులు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసివేసినా పట్టణంలో రెండింటిని దాతల సాయంతో టిడిపి నడిపిస్తోందన్నారు. క్యాంటీన్‌ల నిర్వహణకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అన్నాబత్తుని జయలక్ష్మి, టి.హరిప్రసాద్, మహ్మద్ ఖుద్దూస్, కె.ఏడుకొండలు, ఈదర వెంకటపూర్ణచంద్, జె.మహేష్, కె.శ్రీధర్ ఉప్పాల కన్నా పాల్గొన్నారు.

'30 ఏళ్లయినా నిందితులకు శిక్ష పడలేదు'

ప్రజాశక్తి - నరసరావుపేట : బాబ్రీ మసీదు కూల్చి ముప్పై ఏళ్ళు గడిచినా నిందితులకు శిక్ష పడలేదని ఎంఐఎం పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి మస్తాన్ వలి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణంలోని లాల్ బహదూర్ కూరగాయల మార్కెట్ కూడలిలో నిరసన తెలిపారు. మస్తాన్‌వలి మాట్లాడుతూ 1992 డిశంబర్ 6 న కాం సేవకులు బాబ్రీ మజీద్ ను కూల్చివేశారని, నేటికీ నిందితులకు శిక్ష పడకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బాబ్రీ మజీద్‌ను ఎవరు కూల్చారో ప్రపంచం మొత్తానికి తెలిసినా న్యాయ వ్యవస్థకు తెలియకపోవడం బాధాకరమన్నారు. నిరసనలో కరీముల్లా, మౌలాలి, అర్షద్ పాల్గొన్నారు.

రిజర్వేషన్లను పునరుద్ధరించాలి : టిడిపి

ప్రజాశక్తి-కొల్లిపర : స్థానిక సంస్థల ఎన్నికలలో రద్దు చేసిన 10 శాతం రిజర్వేషన్లను తిరిగి పునరుద్ధరించాలని టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు గిరి గణేష్ కోరారు. ఈ మేఉకు కొల్లిపరలో మంగళవారం ప్రదర్శన చేశారు. అనంతరం తహశీల్దార్ నాంచారయ్యకు వినతిపత్రం ఇచ్చారు. గణేష్ మాట్లాడుతూ బీసీ సబ్ ప్లాన్ నిధులు బీసీలకే కేటాయించాలని, బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని కోరారు. జిఒ 217ను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో చిన్న కోటిరెడ్డి, శ్రీనివాసరావు, మహేష్, బాబురావు, రఫీ, బాజీ పాల్గొన్నారు.

పోటీ పరీక్షలపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సి కెఎస్ లక్ష్మణరావు

ప్రతిభకు పేదరికం అడ్డు కాదు

ప్రజాశక్తి-పెదకూరపాడు

ప్రతిభకు పేదరికం అడ్డు కాదని ఎమ్మెల్సి కెఎస్ లక్ష్మణరావు అన్నారు. మంగళవారం స్థానిక కాకతీయ డిగ్రీ కళాశాలలో పోటీ పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోటీ పరీక్షలకు సిద్ధపడే విధానం, ఏర్పర చుకొన్న లక్ష్యాలు ఎలా సాధించాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీ కాకతీయ స్టడీ సర్కిల్ ను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలని, పోటీ పరీక్షలకు శ్రద్ధగా చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులలో సహజంగా ఉండే న్యూనతా భావాన్ని తొలగించడం కోసం అతిపేద కుటుంబం, సామాజిక నేపథ్యం ఉండి ఐఎఎస్ సాధించిన వారిని ఉదహరించారు. లక్ష్యం ఉండాలే కాని సాధించడానికి పేదరికం అడ్డంకి కాదన్నారు. అనంతరం విద్యార్థినీవిద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు కళాశాల డైరెక్టర్ ఎస్.సాంబశివరావు, కళాశాల కరస్పాండెంట్ డి.లలిత బాబు, ప్రిన్సిపల్ ఈ.అశోక్, అధ్యాపక బృందం పాల్గొన్నారు అనంతరం కేస్ లక్ష్మణరావును విద్యార్థులు, అధ్యాపకులు సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

మృతదేహం గుర్తింపు

ప్రజాశక్తి-తాడేపల్లి

కృష్ణా నదిలో కనకదుర్గమ్మవారధి సమీపంలో ఉన్న మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. విజయవాడ అశోక్ నగర్‌కు చెందిన వివాహిత ఉదయశ్రీ తేల్చారు. గత శని వారం ప్రకాశం బ్యారేజ్ పై నుంచి కృష్ణా నదిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డట్టు పోలీసులు నిర్ధారించారు. మృత దేహాన్ని బంధువుల సమక్షంలో ఒడ్డుకు చేర్చి మంగళవారం పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ :గుంటూరు
డి.ఐ.పి 79 /2022

బిట్వీన్:
కాంట్రకుంట నాగరాజు ... వాది
వర్సెస్
పేరం పృధ్వీరాజు మరియు 7డుగురిపై...ప్రతివాదులు

పై నెంబర్ దావాలో వాది అయిన కాంట్రకుంట నాగరాజు తనను దివాళాదారుడిగా ప్రకటించమని మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ :గుంటూరు వారి కోర్టు లో 1.పేరం పృధ్వీరాజు, 2.షేక్ నాగూర్, 3.శనగపల్లి శివకామేశ్వరరావు, 4.మొగిలి భూలక్ష్మి, 5.గరిక రవి, 6.గరిక నిర్మల, 7.కుంభా రమాదేవి, 8.కుంభా ముక్కస్వామి లను రెస్పాండెంట్లు/ఋణదాతలుగా చూపించి పై పిటిషను దాఖలు చేసుకొనిఉన్నాడు. ఇంకనూ ఈ దావాలో ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నఎడల ది. 20-12-2022వ తేదీన ఉదయము 10.30 గం॥లకు మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ :గుంటూరు వారి ఎదుట స్వయముగాని లేదా మీ వకీలు ద్వారా కానీ హాజరుపడి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల ఆక్షేపణలు లేవని భావించి వాది యెక్క ఆస్తులు దామాషాలో పంపిణీకి పై ప్రతివాదులు మాత్రమే అర్హులుగా భావించబడును. కావున పై విషయాలు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియచేయటమైనది .
గుంటూరు ,
తేదీ :07-12-2022

ఇట్లు
శ్రీ దూళ్ళ శ్రీనివాసరావు,
అడ్వకేటు,
జిల్లా కోర్టు ఎదురుగా , గుంటూరు
సెల్ నెం :7893201109

IN THE COURT OF THE HON'BLE XXVI ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD
O.P.No 909 OF 2019
BETWEEN:
Smt.Yakasiri Meri & Others ...PETITIONERS
AND
Kosam Srinivasa Rao & Others ...RESPONDENTS

To,
Kosanam Srinivasa Rao, S/o Hanumaiah, Aged:Major, Occ:Owner:cum:Driver of Lorry bearing No.AP-27-W-5388, R/o H.No.3-2-6-78, Pathuru, Narsaraopet, Guntur District. Andhra Pradesh.
...RESPONDENT No.1

Please take notice that that the above Petitioner filed the above numbered O.P. for claiming compensation against you and Insurance Company and the same is posted on 28-12-2022 at 10-30 A.M in the above said Court for your appearance. If you fail to appear in person or through Advocate on the above said date, the matter will be heard and decided ex-parte

// BY ORDER OF THE COURT //

M.BHARAVI
A.V. PRABHAKAR
ADVOCATES
F-202, S.V.Mahalakshmi Heights,
Tirumala Nagar, Meerpet,
Moula Ali, Hyderabad.-500040
Cell: 9652688920

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 23,937
మిర్చి ఎగుమతి	: 24,067
మిర్చి నిల్వ	: 10,787

మిర్చి ధరలు

	రూపాయలలో
334	10000 - 25000
నెం.5	17500 - 24500
273	15000 - 23500
341	9000 - 24500
4884	15000 - 17700
నాన్ ఎసి	
తేజ	7500 - 22000
బడిగి	13000 - 26000
దేవనూరు డీలక్స్	12000 - 26500
తాలుకాయలు	4,500 - 13,500
	ఎసి
334	14000 - 25000
నెం.5	19000 - 19500
341	17000 - 22000
4884	17000 - 17000
తేజ	8500 - 20000
బడిగి	21500 - 24500
తాలుకాయలు	4,000 - 10,500

మాట్లాడుతున్న జిల్లా పరిశ్రమల అధికారి పి. వెంకటేశ్వరరావు

బ్యాంకు రుణాల మంజూరుపై అవగాహన

ప్రజాశక్తి నరసరావుపేట

పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ ఆధ్వర్యంలో ప్రతి నెల 14న జరుగుతున్న నవోదయం కార్యక్రమంలో భాగంగా గత నెలలో ఉపాధి అవకాశాలు కల్పన కోరుతూ 743 మంది దర ఖాస్తులు చేసుకోగా వీరిలో వివిధ పరిశ్రమల ఏర్పాటుకు , వ్యాపారాల అబివృద్ధికి పరిశ్రమల శాఖ ద్వారా రాయితి రుణాల కోసం వచ్చిన దరఖాస్తులను ఇటీవల పరిశ్రమల శాఖ అధి కారులు పరిశీలించారు. ఈ నేపథ్యంలో మంగళవారం స్థానిక పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం మందిరంలో బ్యాంకు అధికారులతో రుణాలు పొందేందుకు కావలసిన అర్హతల గురించి దరఖాస్తుదారులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ జిల్లా అధికారి పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమల నిర్వహణకు, ఏర్పాటుకు ఉన్న రాయితి రుణాల గురించి అవగాహన కల్పిస్తామని, రుణాలు మాత్రం బ్యాంకు నిబంధనలు మేరకే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఏయే పరిశ్రమలకు ఎంత మేరకు రాయితీలు ఉన్నాయో ఆయా పరిశ్రమల నిర్వహణకు కావాల్సిన వనరులగురించి జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వివరించారు. బ్యాంకుల నుండి రుణాలు పొందేందుకు ఉన్న నిబంధనల గురించి బ్యాంకు అధికారులు వివరించారు. కార్యక్రమంలో పరిశ్రమల స్థాపనకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా వ్యాపార అభివద్ధికి చేసుకున్న 439 దరఖాస్తు దారులు హాజరైనట్లు చెప్పారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాజకుమార్

'అంతరిక్ష విజ్ఞానం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - రెంటచింతల

స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం 'అంతరిక్ష విజ్ఞానము' పుస్తకాన్ని యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాజకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పుస్తక రచయిత నరమాల హనుమంతరావు పిడుగురాళ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులుగా పని చేస్తూ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే విధంగా రచనలు చేస్తూ వివిధ రకాల వ్యాసరచన పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యుటిఎఫ్ నాయకులు ఓర్సు సాగర్ బాబు, నాసరయ్య, రామాచారి, అన్వర్ పాల్గొన్నారు.

ఈపూరులో నేడు ప్రజావేదిక

ప్రజాశక్తి-ఈపూరు

2020 -21, 2021-22 ఉపాధి హామీ పనులకు సంబంధించి గ్రామ పంచాయతీలలో రూ. 17 కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేశారు. సామాజిక తనిఖీల అనంతరం బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు ఏపీవో లక్ష్మణ్ తెలిపారు.

అంబేద్కర్‌కు ఘన నివాళులు

ప్రజాశక్తి-అమరావతి

భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన అమరావతిలోని సత్తెనపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు కెవిపిఎస్ మండల కార్యదర్శి శృంగార పాటి రాజకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన కులాల వారిని అంటరానితనానికి గురిచేసిన మనుధర్మ శాస్త్రానికి వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాడిన గొప్ప పోరాటయోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అస మాన తలు రూపుమాపాలని, కుల నిర్మూలన విద్య, ఉద్యోగా లలో రిజర్వేషన్లు, రాజకీయ రిజర్వేషన్లు, మహిళల హక్కు లు, కార్మికులు, రైతులకు చట్టాలు రూపొందించి ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదాన్ని సామ్యవాద సిద్ధాంతాన్ని రూపొందించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అని ప్రశంసించారు. కార్యక్రమంలో గుంటుపల్లి కోటేశ్వరరావు, ఎస్‌కె రఫీ, కరీముల్లా, షేక్ నాగులమీరా, ఎం.సుబ్రహ్మణ్యం, ఎం.నవీన్, మురారి పాములు తది తరులు పాల్గొన్నారు. **మాచర్ల:** నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు, పలు స్వచ్ఛంద సేవా సంస్థల నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, పలు ప్రభుత్వ కార్యా లయాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. విద్యుత్ శాఖ వద్ద జరిగిన కార్యక్రమంలో ఇఇ హరిబాబు మాట్లాడారు.ఎడిఇ రామయ్య, రూరల్ ఎఇ రాంబాబు పాల్గొన్నారు. అంబేద్కర్ పార్క్‌లో అంబేద్కర్ విగ్రహానికి దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. నాయకులు కె.ప్రసాదు, పి.జార్జి, పి.ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. **రెంటచింతల:** స్థానిక రైలుపేటలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ రామ చంద్రారెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పిం చారు.మండల కాంగ్రెస్ నాయకులు ఆర్.ప్రతాప్‌బాబు, ఎం.ఎన్నయ్య, కె.కోటేశ్వరరావు, జ్ఞానయ్య తదితరులు పాల్గొన్నారు. **విజయపురిసౌత్:** మాల మహానాడు కార్యదర్శి కలుకూరి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకుడు ఊరే మార్క్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. **వినుకొండ:** వినుకొండ నియోజకవర్గం మాల మహానాడు ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు రక్తదానశిబిరం నిర్వహించారు. నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు, వర్కింగ్ అధ్యక్షులు కొమ్మతోటి పౌలు, గౌరవ అధ్యక్షులు కొమ్మతోటి కృపారావు తదితరులు పాల్గొన్నారు.అభిల్ కలామ్ థెరీసా సేవా సొసైటి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నరస రావుపేట రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సేవా సొసైటి వ్యవస్థాపకుడు చందోలు నాగవాణి పాల్గొన్నారు. వినుకొండ పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వ హించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పివి సురేష్‌బాబు, సీనియర్ న్యాయవాది పొట్లూరి సైదా రావు దాసరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **సత్తెనపల్లి:** స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ నివాళులర్పించారు. తాలూకా సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పట్టణ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజుపాలెం ఆధ్వ ర్యంలో పూలమాలలు వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, పల్నాడు జిల్లా కార్యదర్శిలు తుమ్మలగుంట్ల రామకృష్ణ, జానీ ఖాజావలి,కొత్త లక్ష్మయ్య,గాండ్ల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు షేక్ చాంద్ భాషా, ముప్పాల మండల కాంగ్రెస్ నాయకులు కోట ఆనంద్, దళిత మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరబండ ఆంటోనీ, ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘం కన్వీనర్ నందిగాం చిట్టిబాబు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జిల్లెల్ల పాలరాజు, సేవాదళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. **సత్తెనపల్లి టౌన్:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 66 వ వర్ధంతి రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహనీయుల ఆశాయాలే నేటి సమాజానికి మార్గదర్శకాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు బొక్క సంగీతరావు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి కార్య క్రమాలను నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి తాలూకా సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పులుమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు జి.బెన్నిబాబు , బి. రవి, ఆర్.విజయకుమార్, జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు .**చిలకలూరిపేట:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. చిలకలూరిపేట ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండా వీరయ్య, ప్రధాన కార్యదర్శి జండ్రారాజుపల్లి ఏసయ్య, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, తెలుగుదేశం పార్టీ బీసీ(దాసరి) సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ తుపాకుల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. **యడ్లపాడు:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి డీఎల్‌పీవో జయకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ చదవాలని, రాజ్యాంగ పీఠికలోని అంశాలపై అవగాహన ఏర్పర చుకోవాలన్నారు. అప్పుడే వాటి ప్రయోజనాలను దక్కించుకునే హక్కు లభిస్తుందని ఆయన అన్నారు. ఎంపిడిఒ వై.హనుమారెడ్డి, ఈవోపీ ఆర్డీ వరూధిని, ఏపీవో విజయకుమారి, ఏపీవో జీవన్, ఏవో సాయి శ్రీనివాస్, టీఏ మాధవి పాల్గొన్నారు.

వినుకొండలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న అభిల్ కలామ్ థెరీసా సేవా సొసైటి

సత్తెనపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బిఎస్పీ నాయకులు

పెదకూరపాడు: మండలంలోని లింగంగుంట్లలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహిం చారు. పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి మండల నాయకులు రమేష్, గోపాలరావు, సత్యం, ముంతాజు, స్థానిక నాయకులు లీలావతి పాల్గొన్నారు. **క్రోసూరు:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నున్న బాబు జగ్జీవన్‌రామ్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్రోసూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు. పెరుమళ్ళపల్లి కోటయ్య, వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గార్లపాటి దాసు మాట్లాడారు. వైసిపి క్రోసూరు మండల అధ్యక్షులు వి. అప్పారావు, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ డాక్టర్ షరీఫ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు జి. శ్రీనివాసరావు, రైతు విభాగం రాష్ట్ర సం యుక్త కార్యదర్శి ఎన్. శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో

సంక్షేమ పాఠశాల విద్యార్థినులకు పతకాలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

రెజ్లింగ్ జాతీయ స్థాయి పోటీలకు విజయపురిసౌత్ సోషల్ వెల్ఫేర్ బాలికలు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డి.బాలకృష్ణ మంగళవారం తెలిపారు. చిత్తూరు జిల్లా రేణిగుంట జెడ్‌పి హైస్కూల్లో 4, 5 తేదీల్లో నిర్వహించిన అండర్-19 పోటీలు 59 విభాగంలో పి.బిందు బంగారు పతకం సాధించగా 75 కిలోల విభాగంలో అఖిల బంగారు పతకం, 55 కిలోల విభాగంలో పి.ప్రియాంక భాయ్ వెండి పతకం, 60 కిలోల విభాగంలో జె.నీల రజత పతకం, 53 కిలోల విభాగంలో పి.దేవమని, 50 కిలోల విభాగంలో పి.హర్షిత రజత పతకాలు సాధించారని తెలిపారు. వీరిని వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీరాజ్యం, జయశ్రీ, మెహబూబీ, చెంచులక్ష్మి, రాజ్యలక్ష్మి, పుష్పలత, సునీత నాగమణి, అరుణ, సరళ అభినందించారు.

జిల్లా జట్టుకు ఎంపికైన బాలికలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

క్రీడాకారిణులను అభినందిస్తున్న చిత్రం

స్కూల్ గేమ్స్ ఫెడ రేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అండర్-14, అండర్-19 హాకీ పోటీల్లో సత్తెనపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు, నందిగామ జెడ్‌పి పాఠశాల విద్యా ర్థినులు ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ఎంపికలు బాపట్ల జిల్లా చెరువు జమ్ముల పాలెం మండల కేంద్రంలో నిర్వ హించిన సత్తెనపల్లి జెడ్‌పి విద్యా ర్థినులు ఎ.మాధురి, షేక్ అఖిల పర్వీన్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.

అండర్-19లో మండలంలోని నంది గామ జెడ్‌పి విద్యార్థినులు ఇ.అనూష, లావణ్య, త్రివేణి ఎంపికయ్యారు. అండర్-14 జట్టు అనంతపురంలో, అండర్-19 జట్టు విశాఖలో నిర్వ హించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పిఇటి ఎ.సునిత తెలిపారు. ఎంపికైన వారిని హెచ్‌ఎం జి.విజయకమల అభినందించారు.

ఘనంగా 60వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్‌పి ఆరీఫ్ హాఫీజ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

60వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం గుంటూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్‌పి ఆరిఫ్ హఫీజ్ హోంగార్డుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పెరేడ్ కమాండర్ సంధానితో కలసి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఎక్కి పెరేడ్ గ్రౌండ్‌లోని హెూం గార్డ్స్ ప్లటూన్స్‌ను పరిశిలించారు. పోలీసు శాఖలో హెూంగార్డుల సేవలు మరువలేనివని ఎస్‌పి అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో హెూంగార్డుల సహకారం అభినందనీయం అన్నారు. హెూంగార్డుల సంక్షేమం కొరకు అనేక పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. నూతన జిల్లాల ఏర్పాటు తర్వాత జిల్లాలో, హెూంగార్డు పోలీసు శాఖలో అంతర్భాగమని, వారు శాంతిభద్రతల పరిరక్షణలో, బందోబస్తు, నేర నియంత్రణ,టెక్నికల్ విభాగాలలో, ట్రాఫిక్ నియంత్రణలో కానిస్టేబుల్స్‌తో పాటుగా కష్టపడుతూ విధులు నిర్వహిస్తున్నారని దాని వలన పోలీస్ శాఖ యొక్క పనితీరు చాలా వరకు పెరిగిందని కొనియాడారు. సమాజసేవలో పోలీసులతోపాటు హెూంగార్డులు నీతి, నిజాయితీ, అంకితభావంతో అహర్నిశలు పనిచేస్తున్నారని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మెరుగ్గా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి హెూంగార్డు వ్యవస్థాపక దినోత్సవ ర్యాలీనిఎస్‌పి పచ్చజెండా ఊపి ప్రారంభించారు.క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఎఆర్ అదనపు ఎస్‌పి కె కోటేశ్వరరావు, డిఎస్‌పి లు చంద్ర శేఖర్ రావు,శ్రీనివాసరావు, ఆర్‌ఐలు రాజారావు, రాఘవయ్య ,థామస్ రెడ్డి, ప్రేమ కుమార్, రమేష్ కష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

అడ్మిన్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఇంటి పనివార్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటి పనివారి సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని యూనియన్ నాయకులు కోరారు. జాతీయ ఇంటి పనివారల డిమాండ్స్ డే సందర్భంగా మంగళవారం స్థానిక బాలాజీ నగర్ 199 సచివాలయ అడ్మిన్ నరసయ్యకు వినతిపత్రం అందచేశారు. ఇంటి పనివారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, యజమానుల పేర్లు కార్మిక శాఖ కార్యాలయంలో నమోదు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల జీవోను సవరించి అమలు చేయాలని, పిఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, నెలకు నాలుగు రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఇంటి పని వారలకు ప్రాధాన్యత నివ్వాలని, ఇళ్ళ కేటాయింపుల్లో ఒంటరి మహిళలు, వితంతువులకు అవకాశం కల్పించాలని, ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని కోరారు, అలాగే వారిపై జరుగుతున్న వేధింపులను, అవమానాలను, అక్రమ కేసులను అరికట్టాలని, ఇళ్ళల్లో పనిచేస్తున్న సందర్భంగా జరిగే ప్రమాదాలకు కార్మిక శాఖ నష్టపరిహార చట్టాన్ని వర్తింపచేయాలని , బీమా సౌకర్యాలు వర్తింపచేయాలని కోరారు. కార్యక్రమంలో ఇంటి పని వారల సంఘం నగర నాయకులు జి.రమణ, లక్ష్మీ , యాదమ్మ , కోటమ్మ , భూలక్ష్మి మంగమ్మ, వెంకటమ్మ , కుమారి తదితరులు పాల్గొన్నారు

9న పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి - తుళ్లూరు

పారిశుధ్య కార్మికులకు 5నెలలుగా జీతాలు ఇవ్వడంలేదని ఈ నెల 9 న మందడం నుంచి సచివాలయం వద్దకు నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం. రవి, అధ్యక్ష, కార్యదర్శి సిహెచ్.సుశీల, ఆర్.వేణులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజధాని నిర్మాణం నేపథ్యంలో వ్యవసాయ పనులు లేక దళితులు,పేదలు పారిశుధ్య కార్మికులుగా పని చేస్తుంటే వారికి జీతాలు కూడా చెల్లించకుంటే ఎలా బతుకుతారని ప్రశ్నించారు. రాజధాని గ్రామాల ప్రజలు, కార్మికుల పట్ల ప్రభుత్వం, సిఆర్‌డిఎ అధికారులు కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.నవంబర్ 28న విజయవాడ సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద కార్మికులు భిక్షాటన చేసినా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. సిఆర్‌డిఎ కమిషనర్ రెండు రోజుల్లో కార్మికులకు జీతాలు చెల్లిస్తామని చెప్పి పది రోజులు గడుస్తున్నా జీతాలు చెల్లించలేదన్నారు. ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు పురపాలక శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేసినా జీతం చెల్లించక పోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే రాజధాని పారిశుధ్య కార్మికుల నాలుగు నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని,కార్మికులకు పనిభద్రత కల్పించాలని,ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్‌లోకి తీసుకోవాలని కోరారు.

మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా నిర్మాణాలు

సిపి, ఇతర అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు: నగరంలో నూతన నిర్మాణాలు రోడ్డు మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా ఉండాలని, లేదంటే అనుమతులు జారీ చేయబోమని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. మంగళవారం కమిషనర్ నల్లపాడు, హౌసింగ్ బోర్డ్ కాలనీ, పొన్నూరు రోడ్డు తదితర ప్రాంతాలలో ఎన్.ఓ.సి.కి దరఖాస్తు చేసుకున్న భవనాలను, నూతనంగా నిర్మించిన అవుట్ ఫాల్ డ్రెన్ రిటైనింగ్ వాల్‌ను లేజర్ మెజరింగ్ మెషిన్ ద్వారా కొలతలను పరిశీలించి పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారి చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ఎలైన్మెంట్ కానీ, మాస్టర్ ప్లాన్‌లో చేపట్టిన భవన నిర్మాణాలకు ఆక్యుపెన్సీ అనుమతులు జారీ చేయమని అన్నారు.మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారుల్ని ఆదేశించారు పొన్నూరు రోడ్డులో అవుట్‌ఫాల్ డ్రైన్‌కు నిర్మాణం చేసిన రిటైనింగ్ వాల్‌ని తనిఖీ చేసి, క్వాలిటి కంట్రోల్ రిపోర్ట్, కొలతలను పరిశీలించారు.సిటీ ప్లానర్ మూర్తి, ఎస్.ఈ. భాస్కర్, డిసిపి. కోటయ్య, ఏసిపి. బాబురావు, డిఈఈలు కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక జెండాలు ఆవిష్కరణలు

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జెండాను పెదనందిపాడు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మద్దూరి రమణ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 29వ మహాసభలు జంగారెడ్డిగూడెంలో ఈ నెల 8, 9,10వ తేదీల్లో జరుగుతున్నాయని ఈ సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులను వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రైతు సంఘాలు జరిపే పోరాటానికి తమ సంఘం పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, రైతు సంఘ నాయకులు చుక్కా యానాదులు, రిక్షా కార్మిక సంఘ నాయకులు అంజి, శ్రీను, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు

మంగళగిరి రూరల్: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆత్మకూరు గ్రామంలో కార్మిక సంఘం జెండాను సంఘం సహాయ కార్యదర్శి గోరంట్ల పకీరమ్మ ఎగరవేసి మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గడ్డం అజయ్ కుమార్, రైతు సంఘం నాయకులు ముసలి ఫకీరయ్య, చేనేత కార్మిక సంఘం నాయకులు చిట్టేల సీతారామాంజనేయులు, ప్రజాసంఘాల నాయకులు వుద్దంటి దుర్గారావు, కార్మికులు ఏ.రాధా కుమారి, జి.హైమావతి, బాల వనమాల దేవి, మర్రివాడ రాధ, బి.గంగమ్మ, బి.రాంబాబు, ఆనంద బాబ్జి, వెంగళ రామారావు,వి. సుబ్రహ్మణ్యం, గణేష్, అప్పారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెదనందిపాడు పాత బస్టాండ్‌సెంటర్‌లో ..

సదస్సులో వై. శైలజ తదితరులు

సైబర్ నేరాలపై అవగాహన పెరగాలి

ప్రజాశక్తి -ఎఎన్‌యు

మహిళల్లో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండేందుకు అవగాహన పెంచుకోవాలని ఒంగోలు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ విభాగం రీజనల్ డైరెక్టర్, ఉమెన్స్ కమిషన్ సెక్రటరీ వై శైలజ పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో మానవ హక్కులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తోటి వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ కె రత్నకుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలకు సంబంధించిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం ఉద్దేశం విశిష్టత గురించి వివరించారు. గుంటూరు సైబర్ క్రైమ్ ఎస్ఐ డి వెంకటకృష్ణ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు సామాజిక మాధ్యమాలలో పెట్టే సమాచారాన్ని అదునుగా తీసుకొని నేరాలకు పాల్పడుతున్న తీరును వివరించారు. సామాజిక మాధ్యమాలలో పెట్టే ప్రతి సమాచార విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని, గుడ్డిగా మెసేజ్లు నమ్మవద్దని, ఓటీపీలను ఇతర అంశాలను ఎవరితో షేర్ చేయవద్దు అని వివరించారు. మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.వి శాంతి శ్రీ, బిజెపి ఎస్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు, గుంటూరు మహిళా శిశు అభివద్ధి సాధికార అధికారి బి. మనోరంజని, దిశ, సఖి న్యాయవాది ఏ విజయలక్ష్మి పాల్గొన్నారు

సుందరయ్య నగర్‌లో సెమీ క్రిస్మస్

ప్రజాశక్తి - తాడేపల్లి

స్థానిక సుందరయ్య నగర్‌లో సోమవారం సుందరయ్య కళా వేదిక వద్ద సెమీ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో బాలోత్సవాల రాష్ట్ర సమన్వయకర్త పి. మురళి కృష్ణ, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్, పాస్టర్ రూబెన్, సుధాకర్,శివాజీ, బాబు, పౌల్ తది తర పాస్టర్లు, ప్రజా సంఘాలు నాయకులూ ఉష, గిరిజ, సుధ విజయలక్ష్మి, ప్రభాకర్ రావు, కొట్టే కరుణాకర రావు,ఎం.వెంకటేశ్వరరావు, మస్తాన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే శివకుమార్ తదితరులు

జగనన్న క్రీడా సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -తెనాలి: క్రీడలను, క్రీడాకారులను ప్రభత్వం ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక లెక్చరర్స్ కాలనీలోని వైసిపి కార్యాలయంలో మంగళవారం జగనన్న క్రీడా సంబరాలు పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ అంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జగనన్న క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించే పోటీల్లో విజేతలకు దాదాపు రూ.50లక్షల విలువైన బహమతులు అందుతాయన్నారు. కార్యక్రమంలో ఎన్.శేషగిరిరావు, ఆనందన్నలు పాల్గొన్నారు.

భూ రీసర్వేకు సచివాలయ ఇంజినీర్లు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జిల్లాలో భూముల రీ సర్వే జరుగుతున్న గ్రామాలలో సంబంధిత మండల రెవెన్యూ అధికారి, నగరపాలక కమిషనర్, ఎంపిడిఒల సమన్వయంతో వార్డు, గ్రామ సచివాలయాలలో ఇంజనీరింగ్ పట్టా పొందిన వారిని గుర్తించి వారి సేవలను భూముల రీ సర్వేలో వినియోగించుకునేలా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల అధికారులు మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వార్డు సచివాలయాలలో రోజువారి పనులు దెబ్బతినకుండా ఇంజనీరింగ్ పాసైన ఫంక్షనల్ అసిస్టెంట్లు, పంచాయతి సెక్రటరీలు, వార్డ్ అసిస్టెంట్‌ని గుర్తించి వారి సేవలను భూముల రీ సర్వేకు వినియోగించుకుని త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. ఇంజనీరింగ్ పాసైన వారి జాబితాను సంబంధిత రెవిన్యూ డివిజన్ అధికారికి మంగళవారం సాయంత్రం లోపు అందించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో వివిధ పనులకు అనుమతులు లభించినప్పటికీ పనులు ఇంకా కార్య రూపం దాల్చలేదని వెంటనే అన్ని పనులు మొదలయ్యేలా చూడాలని ఆదేశించారు. మండల రెవెన్యూ అధికారులు వీలైనంతవరకు క్షేత్ర స్థాయిలో భూముల రీ సర్వే ప్రక్రియను పరిశీలించాలని, ఎప్పటికప్పుడు ప్రాంతాలవారీగా రైతులతో సంబంధిత సర్పంచులతో, ప్రజాప్రతినిధులతో గ్రామసభలు నిర్వహించి రీసర్వే పనులపై వివరించాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ఎక్కువగా సివిల్ కేసులు వస్తున్నాయని వాటిని పరిష్కరించే విధంగా మండల రెవెన్యూ అధికారులు, డివిజన్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, నిర్దిష్ట విచారణ అనంతరం ఇరువర్గాలతో ప్రతి శనివారం ప్రజా కోర్టు నిర్వహించి సమస్యలను సాధ్యమైనంత మేరకు పరిష్కరించాలన్నారు. ఒక వర్గానికి న్యాయం చేకూరేలా కాకుండా ప్రాథమిక ఆధారాలు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి సంబంధించి నివేదికను నిర్దిష్ట ప్రొఫార్మాలో ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. రానున్న రోజుల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు ప్రాధాన్యత

భూముల రీ సర్వేపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

పెరగనున్న దృష్ట్యా ఇంకా భూములు కేటాయించని కేంద్రాలకు అవసరమైన భూములను త్వరితగతిన అందజేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, డిఎస్‌డిఓ మహాలక్ష్మి, ల్యాండ్ రికార్డ్స్ అధికారి నాగశేఖర్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఓబులనాయుడు, ఏవో అనిల్ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

2023 డిసెంబర్ నాటికి రీసర్వే పూర్తి చేయాలి

జిల్లాలో డిసెంబర్ - 2023 నాటికి భూములు రీ -సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ శివశంకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక నరసరావుపేట లోని భువన చంద్ర టౌన్ హాలులో, మండల రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తహశీల్దార్లు, గ్రామ మండల సర్వేయర్లు, రెవెన్యూ అధికారులకు ఫీల్డ్ లెవెల్ పి ఓ ఎల్ ఆర్, రీ సర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వేలో అలసత్వం వద్దని సిబ్బందికి సూచించారు. రైతులకు సకాలంలో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రసాద్, రెవెన్యూ డివిజనల్ అధికారులు శేషి రెడ్డి, రాజకుమారి, అద్దయ్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి నాగ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపి శ్రీకృష్ణ దేవరాయలు

పేదల ఆరోగ్యానికి పెద్దపీట

రూ.30 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-నరసరావుపేట

వైసిపి ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వమని, పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. తన సిఫార్సు ద్వారా 32 మందికి మంజూరైన రూ.30 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను మంగళవారం స్థానిక ఎన్జీఓస్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో లబ్ధి దారులకు పంపిణీ చేశారు. ఎంపీ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కార్డు లేనివారికి, ఆరోగ్యశ్రీ కార్డులో లేని జబ్బులకు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందని చెప్పారు.

ఫైలేరియాను గుర్తించేందుకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -నాదెండ్ల

మండలంలోని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ఫైలేరియా వైద్య పరీక్షలను నిర్వహించారు. శాంతినగర్‌లోని ఎలిమెంటరీ పాఠశాలలో విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ ప్రసాద్ నాయక్ తెలిపారు. ఒకటి, రెండు తరగతులు చదువుతున్న ఆరు, ఏడు సంవత్సరాలు గలిగిన విద్యార్థులకు ఫైలేరియా రాపిడ్ డయాగ్నస్టిక్ స్టెప్ ద్వారా ఈ పరీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 22 మంది విద్యా ర్థులకు ఈ పరీక్ష నిర్వహించగా అందరికీ నెగిటివ్ వచ్చిందన్నారు.

'మీ భూమి మా హామీ'కు సహకరించండి

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

'మీ భూమి మా హామీ' సర్వేకు పట్టణంలోని ప్రజ లందరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎ.వెం కటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. స్థానిక మున్సిపల్ కార్యా లయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే సమయంలో ఎలాంటి పత్రాలు తీసు కోవడం జర గదని, సర్వే చేసే సమయంల భూమికి సంబంధించిన పత్రాలు ఉంటే, ఫలానా వారికి సంబంధించిదని తెలుసుకుని వారికి హక్కు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి అపోహలకు గురికా వద్దని సూచించారు. ప్రభుత్వ భూమి, వాగు పోరం బోకు, చెరువు పోరంబోకు,దేవాదాయ శాఖ భూము లను సర్వే చేయడం జరుగుతుందన్నారు. దీనిపై ఎలాంటి సందేహాలు ఉన్నా మున్సిపల్ కార్యా లయంలో అధికారులను సంప్రదించాలని తెలిపారు.

ప్లాస్టిక్ వాడితే జరిమానా

ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు తెలి పారు. పట్టణంలోని చిరు వ్యాపారులు, టీ కొట్టు యజ మానులు ప్లాస్టిక్‌ను వినియోగించినా, విక్ర యించినా చర్యలు తప్పవని, మొదటిసారి రూ.2,500, రెండో సారి రూ.5,000 వేల జరిమానా విధి స్తామని హెచ్చ రించారు. అదేవిధంగా ప్లాస్టిక్ వ్యాపారులు ప్లాస్టిక్‌ను విక్రయిస్తే వారికి మొదటిసారి రూ. 20 వేలు, రెండో సారి రూ.40 వేలు జరిమానా విధించటంతోపాటు ట్రేడ్ లైసెన్స్‌ను కూడా రద్దు చేయడం జరుగుతుం దన్నారు.

ప్రజలపై భారం పెరిగిపోయింది: టిడిపి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల మండలం సుబ్బారెడ్డి పాలెం గ్రామంలో సోమవారం టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.టీడీపీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోవడంతో పాటు, కరెంట్ బిల్లులు, బస్ చార్జీలు,డీజిల్ పెట్రోల్ ధరలు రెట్టింపు ధరలు పెరగటం వల్ల రాష్ట్రంలో ప్రజలపై భారం పెరిగిపోయిందని, రాష్ట్రంలో అభివృద్ధి లేకపో వడంతో ప్రజలంతా ఇదేమి ఖర్మ అంటున్నారని అన్నారు. రేపు రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపించుకుని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోపోతే మన బిడ్డల భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటేశ్వరావు,గుండాల శ్రీను, బ్రహ్మయ్య,దాసు వెంకయ్య,రాజకుమార్ సైదారావు,కే గోవిందయ్య,గుండాల చిన్న శీను, వీర రాఘవయ్య,వేగయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదల జెడ్‌పి పాఠశాలకు దాతల చేయూత

ప్రజాశక్తి-ముప్పాళ్ల

స్థానిక ఏజికెఎమ్ కళాశాల వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మాదల జిల్లా పరిషత్తు హైస్కూల్ లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసేందుకు రూ.15 వేల విలువ చేసే ప్లేట్లు, మంచినీటి స్టీల్ డ్రమ్ము అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ సభ్యుడు, సత్తెనపల్లి ట్రాన్స్ కో ఏఈ బత్తుల శ్రీనివాసరావు, పాఠశాల హెచ్‌ఎమ్ పి.రమేష్‌కు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు ఆళ్ల చంద్రశేఖర్, మక్కెన కోటేశ్వర రావు, కాపుగంటి రత్తయ్య, సోమశేఖర్,చిన్న మల్లేశ్వరరావు,దాసరి కోటేశ్వరరావు, గ్రామ ఉప సర్పంచ్ సైదా తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ఆస్తులను కాపాడాలని వినతి

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలో అన్యాక్రాంతమవుతున్న క్రైస్తవ ఆస్తుల పరి రక్షణకు పోరాడుతున్న క్రైస్తవ ఆస్తుల పరిరక్షణ అభివృద్ధి కమిటి, ఇమ్మానియేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి అభివృద్ధి కమిటి సభ్యులకు బెదిరింపు ఉత్తరాలు రావడాన్ని ఖండించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిఐ బి.అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సం దర్భంగా ఇమ్మా నియేల్ తెలుగు బాప్టిస్ట్ సంఘ అధ్యక్షులు బేతం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ వినుకొండలో అమెరికన్ బాప్టిస్టు ఫారిన్ మిషన్ సొసైటీకి చెందిన విలువైన ఆస్తులను కాపాడాలని కోరుతూ ఇటీవల కలెక్టర్ ను కలవడం జరిగిందని, పట్టణంలో కబ్జాకు గురైన క్రైస్తవ ఆస్తులను కలెక్టర్ పరిశీలన నిమిత్తం సందర్శించడం జరిగిన వెంటనే ఉద్యమ కారులను బెదిరింపు లేఖలతో అణిచి వేయాలని చూస్తు న్నారని ఆరోపించారు. ఉద్యమం చేసేవారిని చంపుతామని అవసరమైతే ఎంత డబ్బు ఖర్చుపెట్టయినా ఉద్యమకారులను కొంటామని, అలా కుదరని పక్షంలో అందరిని నరికి వేస్తా మంటూ పరుష పదజాలంతో దుర్భాషలాడుతూ పట్టణానికి చెందిన ఓ ప్రముఖ వ్యక్తి పేరుతో బెదిరింపు లేఖ అందినట్లు ఆ వినతిపత్రంలో ఆరోపించారు. ఇటీవల 17 మంది వ్యక్తులు తమపై కోర్టులో పిటిషన్ వేశారని, బెదిరింపు లేఖలు పంపించిన నేపథ్యంలో తమకు ప్రాణహాని ఉందని అన్నారు. బెదిరింపు లేఖలో పేర్కొన్న వ్యక్తిని, పట్టణానికి చెందిన చిలకల జాన్ సుందర్ రావును వెంటనే అరెస్టు చేసి విచారించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కార్యదర్శి పి.ఫిలిప్, గాబ్రెల్ మోజెస్, చాట్ల రామయ్య, గద్దల ఆసి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జీతాల కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధ్యాయులకు సిపిఎస్‌ను రద్దు చేస్తామని చెప్పిన వైఎస్ జగన్ ఇంతమటుకు సిపిఎస్ రద్దు చేయకపోవడంపై ఉద్యమం చేసినందుకు తమ జీతాలను మాత్రమే.. ఆపడము అన్యాయమంటున్నారు ఉపాధ్యాయులు. నవంబర్ నెల నెలకు సంబంధించి ఒక్క ఉపాధ్యాయులకు మాత్రమే జీతాలు రాలేదని వాపోతున్నారు. ఏడో తేదీ వస్తున్నప్పటికి నవంబర్ జీతాలు ఇంత వరకూ తమకు రాకపోవడానికి గల కారణాలేమిటో అర్థం కావటం లేదని కొంత మంది ఉపాధ్యాయులు అంటున్నా రు. బ్యాంకులలో వ్యక్తిగత, హౌసింగ్,ఎడ్యుకేషన్ రుణాలు తీసుకున్నామని, వాటికి సంబంధించిన కిస్తీలు సకాలంలో చెల్లించకపోతే పెనాల్టీ పడతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడో తేదీ లోపు ఈ.ఎం.ఐ..లు చెల్లించక పోతే వాటికి పెనాల్టీ పడుతుందని, సిబిల్ స్కోరు దెబ్బతిం టుందని చెబుతున్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్టుగా ఉందంటూ ఘాటు విమర్శలు చేస్తున్నారు. ఈ సందర్భంగా కొంత మంది ఉపాద్యాయులు మాట్లాడుతూ తాము ఎవరికీ వ్యతిరేకులం కాదని, అలాంటి తమకు జీతాలు ఆపటం సమంజసం కాదన్నారు. చిలకలూరిపేట పట్టణ నియోజకవర్గ మొత్తం మీద ఉపాధ్యాయులు సుమారుగా 750 మంది వరకు ఉన్నారని చెప్పారు. సమయానికి జీతాలు రాకపోతే చాలా ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. ప్రతి నెల 1 నుండి 5వ తేదీ లోపు తీసుకున్న రుణాలు చెల్లించడానికి అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంద టున్నారు. ఇప్పటికైనా నవంబర్ నెల జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేస్తున్నారు.

లాడ్జి సెంటర్‌లో నివాళులర్పిస్తున్న కలెక్టర్

గుంటూరు సిపిఎం కార్యాలయంలో నివాళులర్పిస్తున్న పాశం రామారావు

కుంచనపల్లి కెవిపిఎస్ ఆధ్వర్యంలో

తాడేపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఊరూవాడా డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక లాడ్జి సెంటర్ వద్ద గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పి.శామ్యూల్ జోనాథన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్ అని, అంటరానితనం, కుల వివక్ష వంటి సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేశారన్నారు. రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పి.శామ్యూల్ జోనాథన్ , సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూధనరావు పాల్గొన్నారు. **సిపిఎం ఆధ్వర్యంలో ..**భారత రాజ్యాంగ పరిరక్షణకు పునరంకితం కావాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. మంగళవారం బ్రాడిపేట, సిపియం కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సభ సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు అధ్యక్షతన జరిగింది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పాశం రామారావు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ కేంద్రంలో బి.జె.పి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ మౌళిక సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని, కుల, మత, విచ్ఛిన్నకర ఉద్యమాలకు తెరతీస్తుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అన్నారు. సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.నళినీకాంత్ మాట్లాడుతూ కేంద్రంలో బి.జె.పి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కల్గిస్తుందని, ప్రజల మధ్య మతం పేరుతో విభజన సృష్టిస్తుందన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరచిన రిజర్వేషన్లకు ప్రమాదం ఏర్పడే స్థితివుందన్నారు. సిపియం నాయకులు కె.శ్రీనివాస్, వై.కష్ణ, మస్తాన్‌వలి, ముత్యాలరావు, సుధీర్, భాశింవలి, కష్ణకాంత్, రూపస్ పాల్గొన్నారు.**మేయర్ నివాళి..**అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని లాడ్జ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నగర మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు, డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. .**బిసి సంక్షేమ సంఘం నివాళి..**అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, బిసి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు మల్లే ఈశ్వరరావు, యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి పేరయ్య, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. **ఉర్దూ బాలికల హైస్కూల్లో..** స్థానిక చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ ఉర్దూ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి ఉర్దూ డిఐ ఎండి.ఖాసిం, హెచ్‌ఎం బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **మేడ్ కార్యాలయంలో..**స్థానిక ఓల్డ్‌క్లబ్ రోడ్డులోని మేడ్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **బీమ్ భారత్ కార్యాలయంలో..** స్థానిక అరండల్‌పేటలోని బీమ్ భారత్ కార్యాలయంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్, దొడ్డ ప్రసాద్, జెల్డి మోహన్, సిహెచ్.అంకయ్య, జిల్లా నాయకులు వై.సుజాతరావు, ఆర్.కమలకుమారి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. **డిబిఎఫ్ కార్యాలయంలో..** స్థానిక డిబిఎఫ్ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో డిబిఎఫ్ అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు భూపతి సునీల్‌కుమార్, బి.నరేష్, ప్రకాష్, చంద్రనాయక్, ఎం.సూరిబాబు, వి.విజయ్‌కుమార్, ఐల మాణిక్యరావులు నివాళులర్పించారు. **విద్యుత్ భవన్‌లో..** స్థానిక పొన్నూరు రోడ్డులోని విద్యుత్ భవన్‌లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎపిసిపిడిసిఎల్ జిల్లా పర్యవేక్షక ఇంజినీరు ఎ.మురళీకృష్ణ యాదవ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రామిరెడ్డి, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ పి.కరుణాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. **తాడేపల్లి రూరల్:** అంటరానితనం, కుల నిర్మూలన, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం గుంటూరు జిల్లా కన్వీనర్ నల్లపు కిషోర్ బాబు అన్నారు. సోమవారం కుంచనపల్లి దళిత వాడలోని అంబేద్కర్ విగ్రహానికి కుంచనపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ అమ్మిశెట్టి రంగారావు పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సిపిఎం కుంచనపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు, మహిళా సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కె. యశోద, తదితరులు పాల్గొన్నారు. **తాడేపల్లి :** మేకా అమరారెడ్డి భవన్‌లో సిపిఎం ఆధ్వర్యంలో నివాళలర్పించారు. అనంతరం తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. కార్యక్రమంలో విశ్రాంత పంచాయతి కార్యదర్శి వై.మల్లారెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు డివి భాస్కర్‌రెడ్డి, ఎస్.ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు **ఉండవల్లిలో...** రాజధానిలో భాగమైన అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. కార్యక్రమంలో రాజధాని డివిజన్ కమిటి కార్యదర్శి ఎం.రవి, నాయకులు వి.వెంకటేశ్వరరావు,ఎస్. ఇమాన్యుల్‌రాజు, బి.కోటేశ్వరరావు, కె.శేషయ్య తదితరులు పాల్గొన్నారు.**టిడిపి ఆధ్వర్యంలో...** తాడేపల్లి టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఆ పార్టీ కార్యాలయంతోపాటు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.**మంగళగిరి:** పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి అన్నం నాగబాబు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు ఆలా శివాజీ, టి. కిరణ్, మహిళా విభాగ నాయకురాళ్లు కె. స్వాతి గౌడ్, ఎం.పుష్పాంజలి, కె. పావని, ఏ. శివనాగకుమారి తదితరులు పాల్గొన్నారు.**మంగళగిరిలోని వివిధ రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో..** అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నందం అబద్దయ్య, దామర్ల రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జరిగిన కార్యక్రమంలో షేక్ సలీం, గోలి నాగ కుమార్, సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చిన్ని తిరుపతయ్య, కంచర్ల కాశయ్య, ఏ ప్రభాకర్, జనసేన పార్టీ కార్యాలయం జరిగిన కార్యక్రమంలో చిల్లపల్లి శ్రీనివాసరావు, మునగపాటి వెంకట మారుతీ రావు తదితరులు పాల్గొన్నారు.**తెనాలిరూరల్:** స్థానిక కొత్తపేటలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. నాయకులు తొలుత అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు టి.హరిప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన గొప్పవ వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు. **తాడేపల్లి రూరల్ :**ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి మండల టిడిపి కార్యాలయంలో సోమవారం ఎస్సీ సెల్ తాడేపల్లి మండల అధ్యక్షులు వడ్డేశ్వరం అబ్రహం అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతి బస్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు బి.రమేష్,తదితరులు పాల్గొన్నారు. **గుండిమెడ గ్రామంలోని కెవిపిఎస్ ఆధ్వర్యంలో..** అంబేద్కర్ చిత్రపటానికి కెవిపిఎస్ మండల నాయకులు పల్లె కృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. ముందుగా కెవిపిఎస్ జెండాను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి బత్తుల సంసోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు దాసరి అజయ్ కుమార్, జెట్టి రమేష్, వెంకట్, నల్లోడు, సంసోను తదితరులు పాల్గొన్నారు.**పెదనందిపాడు రూరల్:**అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని బహుజన ఐక్యవేదిక వ్యవస్థాపకులు గేరా రత్తయ్య అన్నారు. పెదనందిపాడు అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ నాయకులు కట్టా రవివర్మ నాయకత్వంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆటో నాయకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గేరా గణేష్ , విజయవర్మ, మాల మహానాడు అధ్యక్షులు సిహెచ్ యశోద రావు, బి.సుబ్బారావు, రిక్షా కార్మికులు పాల్గొన్నారు. **సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు ఆధ్వర్యంలో..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పెదనంది పాడు మండలం శాఖ కార్యదర్శి దుప్పలపూడి రమేష్ , బాబు జిల్లా రైతు సంఘ సహాయ కార్యదర్శి కొత్త వెంకట శివరావు, మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు మద్దూరి రమణ, రైతు సంఘ నాయకులు చుక్కా యానాదులుపాల్గొన్నారు. **పెదనందిపాడు:** విద్యార్థులందరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా చదువుకొని అబివృద్ధి చెందాలని కాకుమాను మండల విద్యాశాఖ అధికారి కె ఎఫ్ కెనడీ పేర్కొన్నారు. కాకుమాను మండల పరిధిలోని అప్పాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చర్చ్ కాంపౌండ్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. పాల్గొన్నారు. **ఫిరంగిపురం:** ఫిరంగిపురం మండలం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ షేక్ షహే లా నర్గీస్ సలీం ఆధ్వర్యంలోఅంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **మేడికొండూరు :**మండల కేంద్రమైన మేడికొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసి సభ్యులు కందుల సిద్దయ్య, ఎంపీపీ మన్నవ స్వప్న రాజేష్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి** బహుజన మహాసభ ఆధ్వర్యంలో బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి జి ఆర్ భగత్ సింగ్ అధ్యక్షత న లాడ్జి సెంటర్ వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించారు. ముఖ్య అతిథిగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ మాజీ డిఐజి ఎస్ బాలస్వామి పాల్గొని ప్రసంగించారు. లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి , వైసిపి జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు ఈచంపాటి ఆచారి ఘనంగా నివాళి అర్పించారు.

మంగళగిరి బిసి సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు

కుంచనపల్లి టిడిపి కార్యాలయంలోనివాళులర్పిస్తున్న నాయకులు

కాకుమాను ,పెదనండిపాడు పాత బస్టాండ్ సెంటర్

ఆశా వర్కర్లకు పూర్తి జీతమివ్వాలి: సిఐటియు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఆశా వర్కర్లతో మాట్లాడుతున్న వేముల దుర్గారావు

కరోనా కష్టాల్లో సైతం తమ ప్రాణాలను పణంగా పెట్టి, కరోనా రోగులకు సేవలందించిన ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.21,000 ఇవ్వాలని ఆశా వర్కర్ల యూనియన్ తాడేపల్లి మండల గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆసుపత్రిలో జరిగిన ఆశావర్కర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్లకు ప్రతి నెలా వేతనాన్ని వారివారి అకౌంట్లలో ఒకేసారి జమచేయాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసవేతనాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లక్ష్మి, సుగుణ, విజయలక్ష్మి, బుజ్జి, కరుణ, రేణుక, కుమారి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సంకల్పం అందరి బాధ్యత

ప్రజాశక్తి-కొల్లిపర:జగనన్న స్వచ్ఛ సంకల్పం నెరవేర్చాల్సిన బాధ్యత మనఅందరిపై ఉందని డీపీవో కేశవ రెడ్డి అన్నారు. మంగళవారం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పంచాయితీలు వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను ఆదాయ వనరులుగా మార్చుకోవాలని ఆయన సూచించారు. జగనన్న స్వచ్ఛ సంకల్ప ఫైల్ ప్రాజెక్టుగా చేసేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. శాశ్వత భూ హక్కు కార్యక్రమంలో అంతర్భాగంగా ఆయా పంచాయతీలు పంచాయతీ ఆస్తులను కాపాడుకోవాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ కార్యదర్శులు సర్పంచులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో పాల్గొని ప్రభుత్వం సూచించిన అభివృద్ధి ప్రణాళికలో ప్రాధాన్యతాంశాలను చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో బి శ్రీనివాసులు , ఈవోపీఆర్డి సమత వాణి,ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం..

ప్రజాశక్తి -మేడికొండూరు

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

మండలంలోని సత్తెనపల్లి రోడ్డు విశదల రోడ్డు వద్ద గల ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం మెగా రక్తదాన శిబిరం జరిగింది. రక్తదాన శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోటా శ్రీనివాసు ప్రారంభించి మాట్లాడుతూ రక్తదానము ప్రాణదానముతో సమానమని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తుతెరగాలని అన్నారు. కళాశాలకు చెందిన 92 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. బ్లడ్ బ్యాంక్ నీడ్స్ బ్లడ్ బ్యాంకుకు రక్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరి, ఏవో సీతారామయ్య, సివిల్ విభాగ అధిపతి డాక్టర్ చంద్రమౌళి , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి పులి రవికుమార్, వివిధ విభాగాలు అధిపతులు డాక్టర్ రాము, డాక్టర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో ఆయుష్మాన్ భారత్ నిధులు రూ.80 లక్షలు, ఎంటిఎంసి కార్పొరేషన్ నిధులు రూ.46 లక్షలు మొత్తం రూ.1.20కోట్లతో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్‌కె మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను తీర్చిదిద్దడం జరిగిందని చెప్పారు. వైద్యులు, సిబ్బంది సేవా దృక్పథంతో పనిచేయాలని కోరారు.

హక్కు పత్రాలు అందిస్తున్న మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యేలు, అధికారులు

హక్కుదార్లకు భూమి పత్రాలు

- పంపిణీ చేసిన మంత్రి అంబటి రాంబాబు
- భూముల రీ సర్వే చారిత్రక కార్యక్రమమని కితాబు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లతో చేపట్టిన భూములు రీ-సర్వే చరిత్రలో లిఖించదగిన అధ్యాయమని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. వైయస్సార్ జగన్ అన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం కింద హక్కు పత్రాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్‌హాలులో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ 1920లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం దేశం మొత్తం సర్వే చేయించిందని, అదే ఇప్పటికీ అమలులో ఉందని చెప్పారు. అయితే అప్పటి రాళ్లు ఉన్న ఎల్లలు మారిపోయాయని, బూజు పట్టిన పత్రాలు స్థానంలో నూతన సర్వే ప్రకారం నూతన పత్రాలను తమ ప్రభుత్వం ఇస్తోందని చెప్పారు. పల్నాడు జిల్లాలో 80 గ్రామాల్లో రీసర్వేను పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఈ ప్రక్రియ ద్వారా భూముల విలువ పెరిగే అవకాశం ఉండడంతోపాటు భూముల క్రయ విక్రయాలకు అడ్డంకులు ఉండవని చెప్పారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 363 గ్రామాలకు సంబంధించి 13 లక్షల ఎకరాలు రైతులకు శాశ్వత భూహకు పత్రాలు అందించడం గొప్ప విషయమన్నారు. నియోజకవర్గాల వారిగా స్పందన కార్యక్రమాలలో ఎక్కువ శాతం భూ సమస్యలేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి రీసర్వే ఎంతో దోహదం చేస్తుందన్నారు. 80 గ్రామాల్లో రీ సర్వే ప్రారంభం కాగా 70 గ్రాముల్లో చేశామని, 13 లక్షల ఎకరాలకు గాను 4.5 లక్షలు ఎకరాలు సర్వే ప్రక్రియ పూర్తయిందని వివరించారు. సుమారు 33 గ్రామాలకు సంబంధించి 1,98,000 ఎకరాలకు భూహకు పత్రాలను అందిస్తామని తెలిపారు. ఈ పత్రాల్లో ఎక్కడైనా మార్పులు చేర్పులు అవసరమైతే సంబంధిత మండల రెవెన్యూ అధికారి ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి జిల్లా సర్వాన్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి నాగ శేఖర్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, నంబూరు శంకర్రావు, జెసి ఎ.శ్యాం ప్రసాద్, డిఆర్ఒ వినాయకం, ఆర్‌డిఒలు శేషిరెడ్డి, రాజకుమారి, అద్దయ్య, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. టౌన్ హాలు ప్రాంగణంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్‌ను పరిశీలించారు.

13, 14 తేదీల్లో బాలోత్సవం

- జయప్రదం చేయాలని నిర్వాహకుల పిలుపు
- పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రముఖులు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బాలోత్సవం నిర్వాహకులు, ప్రముఖులు

ప్రజాశక్తి-తాడేపల్లి

వడ్డేశ్వరం కెఎల్ యూనివర్శిటీలో ఈ నెల 13, 14 తేదీల్లో నిర్వహించే మంగళగిరి-తాడేపల్లి బాలోత్సవం (మొదటి పిల్లల పండుగ) జయప్రదం చేయాలని అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వివి ప్రసాద్ (ప్రిన్సిపల్ నిర్మల జూనియర్ కాలేజ్ మంగళగిరి), కె.శ్రీపతిరాయ్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, కెఎల్ యూనివర్శిటీ) కోరారు. ఈ మేరకు పోస్టర్‌ను తాడేపల్లిలో ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి రాష్ట్ర వ్యాప్తంగా బాలోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంగళగిరి, తాడేపల్లి, తుళ్లూరు, దుగ్గిరాల మండలాలలకు సంబంధించి 215 పాఠశాలలకు బాలోత్సవ బ్రోచర్లను అందించామని, ఆయా పాఠశాలల నుండి పెద్దఎత్తున స్పందన వ్యక్తమవుతోందని చెప్పారు. 3-4 వేల మంది వస్తారని అంచనా వేస్తుండగా ఇప్పటికే వెయ్యి మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారని వెల్లడించారు. ఆంధ్ర నాటక కళాపరిషత్ అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంటాబయటా వెల్లివిరిసేది, ఆహ్లాదం వెల్లువెత్తేది చిన్నారులతోనేనని చెప్పారు. ఇటీవల కాలంలో బాలల ప్రతిభాపాటవాలు, శక్తియుక్తులు పెరుగుతున్నాయని తెలిపారు. హోండీక్రాఫ్ట్స్ బోర్డు మాజీ డైరెక్టర్ అప్పికట్ల శ్రీహరినాయుడు మాట్లాడుతూ కొత్తరకమైన ఆటలు, సినిమాలు, సాంస్కృతిక రూపాలు సైతం సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్, టివిల ద్వారా పిల్లలకు అందుతున్నాయని చెప్పారు. మరోవైపు, పాత పాటలు, వ్యాయామం, శారీరక శ్రమ తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బాలోత్సవం పూర్తయ్యే వరకు తమ సహాయ సహకారాలందిస్తామని తెలిపారు. కాన్ఫడరేషన్ ఆఫ్ అపార్టుమెంట్స్ అసోసియేషన్ (క్యాట్) అధ్యక్షులు తాడేపల్లి జిఎస్ఆర్ మోహన్‌రావు మాట్లాడుతూ ఉరుకుల పరుగుల జీవితంలో మానవ సంబంధాలు బలహీనపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్నేహభావాలు కుచించుకుపోతున్నాయని చెప్పారు. ప్రముఖ పిల్లల వైద్యులు మంగళగిరి డాక్టర్ కెవిఎస్ సాయిప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు ఎన్ని నేర్చుకున్నా వాటిని ప్రదర్శించేందుకు వేదికలు, వేడుకలు పెద్దగా ఉండటం లేదని చెప్పారు. పెద్దవారు పిల్లలకు కేటాయించే సమయం చాలక కథలు, కబుర్ల ద్వారా ధైర్యం, శౌర్యం, సేవా గుణం వంటి వాటి గురించి వినే అవకాశాలు తగ్గిపోతున్నాయని అన్నారు. విశ్రాంత సైనికోద్యోగి గోపాలం సాంబశివరావు మాట్లాడుతూ జీవితానికి చదువుతోపాటు విద్యార్థులకు ఆటలు కూడా ముఖ్యమేనని, పిల్లల్లోని అభిరుచులను, ఆసక్తులను గమనించి వారిలో ఉన్న సృజనను, జ్ఞాన తృష్ణను ప్రోత్సహించేందుకే బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మనకు ఎంతో ఇస్తున్న సమాజానికి కొంతైనా తిరిగి ఇవ్వాలనే సామాజిక చైతన్యం పెరగాలని ఆకాంక్షించారు.

ఫ్యూజన్ అండ్ ఫుడ్ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ తాడేపల్లి డైరెక్టర్ పి.శ్రీలక్ష్మి మాట్లాడుతూ బాలోత్సవంలో మూడు విభాగాలుగా అకాడమిక్, కల్చరల్, సాంస్కృతిక విభాగాలలో 40 రకాల పోటీలు జరుగుతున్నాయని చెప్పారు. మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధితో పాటు, తుళ్లూరు, దుగ్గిరాల మండలాల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ, మున్సిపల్, ప్రైవేట్, ఎయిడెడ్, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. కార్యక్రమం జయప్రదానికి అండదండలు ఇవ్వాలని, భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర బాలోత్సవాల సమన్వయకర్త పి.మురళీకృష్ణ, మంగళగిరి-తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి జి.సుబ్బారెడ్డి, స్వేచ్ఛ ఆర్గనైజేషన్ ఆశాదీప్తి, బాలోత్సవం బాధ్యులు బి.రామారావు పాల్గొన్నారు.

తొలిరోజు ఉత్సవాన్ని జిల్లా జెసి జి.రాజకుమారి ప్రారంభిస్తారని, విశిష్ట అతిథులుగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు హాజరవుతారని, కెఎల్ యూనివర్సిటీ వీసీ జిపి సారథివర్మ, క్యాట్ తాడేపల్లి అధ్యక్షులు జిఎస్ఆర్ మోహనరావు, మంగళగిరి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ టి.సతీష్, రాష్ట్ర బాలోత్సవాల సమన్వయకర్త పి.మురళీకృష్ణ హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. రెండోరోజు బహుమతి ప్రదానోత్సవ సభకు బాలోత్సవం వ్యవస్థాపకులు, కొత్తగూడేనికి చెందిన డాక్టర్ వాసిరెడ్డి రమేశ్‌బాబ్, కెఎల్ యూనివర్సిటీ విసి డాక్టర్ ఎస్.వెంకట్రామ్, కాకినాడ క్రియా పిల్లల పండుగకు చెందిన ఎస్ఎస్ఆర్ జగన్నాథరావు, అమరావతి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు, ఎంటిఎంసి బాలోత్సవం ఉపాధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, కార్యదర్శి పి.శ్రీలక్ష్మి, తాడేపల్లి రోటరీ క్లబ్ అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి పాల్గొంటారని నిర్వాహకులు వివరించారు.

చలపతిలో 22, 23 తేదీల్లో ఫార్మసీ విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి - గుంటూరు

చలపతి ఫార్మసీ కాలేజీలో ప్రతిఏటా నిర్వహించే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఈ ఏడాది కూడా రెండ్రోజుల పాటు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22, 23 తేదీల్లో 16వ సారి ఈ ప్రదర్శనను నిర్వహించనున్నామని, ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు చదువుకునే సమయంలో ఏర్పరచుకునే లక్ష్యాలు ఎంతో దృఢంగా ఉంటాయని, వారి ఆలోచనలకు పదును పెట్టేలా ప్రయోగాలు రూపొందించి ప్రదర్శించడానికి ఇది ఒక అవకాశమని చెప్పారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో నూతన ఆవిష్కరణలు నాంది పలికేందుకు ఇలాంటి ప్రదర్శనలు దోహదం చేస్తాయన్నారు. ఔషధాల తయారీ, అందుకు ఉపయోగించే పరికరాలు, ఔషధాలు తీసుకున్న తర్వాత జరిగే పరిణామాలు, క్రియులు అభివృద్ధి చెందే విధానం, వాటిని నిర్మూలనకు అవలంబించే పద్ధతులు తదితరాలపై అవగాహన కోసం వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నాదెండ్ల రామారావు సూచించారు.

రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు

- ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి స్థలం కేటాయించండి
- కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన గుంటూరు కలెక్టర్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏవోతో మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

రైతులకు ఇబ్బందులేమీ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. మండలంలోని రామచంద్రాపురం పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం పరిశీలించి రైతులు, మండల వ్యవసాయాధికారి శైలజరాణితో మాట్లాడారు. 'ఎ' గ్రేడ్ ధాన్యం క్వింటాళ్కు రూ.2060, సాధారణ రకానికి రూ.2040 చొప్పున మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నట్లు రైతులు చెప్పారు. అయితే కొంతమంది ప్రైవేటు వ్యక్తులు బహిరంగ మార్కెట్‌లో 77 కిలోల బస్తాను రూ.1150 నుండి రూ.1200 వరకు కొంటామంటున్నారని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి రైతులకు సమీపంలో స్థలం చూపాలని, అధికారులకు సూచించారు. ఈ మేరకు స్థలాన్ని సచివాలయానికి ఎదురుగా ఉపాధి హామీ కింద నిర్మించిన గ్రామ పార్క్ స్థలాన్ని పరిశీలించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన 21 రోజుల్లో నగదును రైతుల ఖాతాల్లో జమ చేస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, తహశీల్దార్ రామ్‌ప్రసాద్, ఎంపిడిఒ రామ్ ప్రసన్న, మార్కెటింగ్, రెవెన్యూ శాఖాధికారులు పాల్గొన్నారు.

పెయిడ్ హాలిడేస్ పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-గుంటూరు : విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు జాతీయ, పండగ సెలవు దినాల్లో చెల్లించాల్సిన గత 4 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న పెయిడ్ హాలిడేస్ తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.లక్ష్మీనారాయణ, వై.నేతాజి, జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు పండుగ, జాతీయ సెలవు దినాల్లో విధులు నిర్వహించినందుకు గాను ఇవ్వాల్సిన వేతనంతో కూడిన పెయిడ్ హాలిడేస్ అమలు చేయాల్సి ఉన్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగా అమలు కావట్లేదని తెలిపారు. అనేక దఫాలుగా సిపిడిసిఎల్ సిఎమ్‌డికి విన్నవించటం ద్వారా పెయిడ్ హాలిడేస్ అమలకు సిఎండి ఈ ఏడాది జులైలో ఉత్తర్వులు జారీ చేశారని, కానీ జిల్లా అమలు చేయలేదన్నారు. డిసెంబరు, జనవరిలో మతాల పండగలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికైనా పెయిడ్ హాలిడేస్ బిల్లులను సిద్ధం చేసి కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేపడతామని పేర్కొన్నారు.